# ఘనంగా కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు

***బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే తారకరామారావు పుట్టిన రోజు వేడుకలను జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరిపారు. కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. పలు చోట్ల కేటీఆర్ బర్త్‌డే సందర్భంగా మొక్కలు నాటి నీళ్లు పోశారు. పలు మండలాల్లో అన్నదానం చేశారు. యువత విభాగం ఆధ్వర్యంలో రక్తదానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేటీఆర్ సారథ్యంలో పార్టీ పటిష్టంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సూచనలు పాటిస్తూ బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.***

***- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జూలై 24***

అందోల్: జోగిపేటలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



రామచంద్రాపురం: కేటీఆర్ జన్మదిన వేడుకలో ఆదర్శ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

రాయికోడ్: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విఠల్, తదితరులు

కోహీర్: జహీరాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

కోహీర్: కొత్తూర్(డి)లో సంబురాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

న్యాల్‌కల్: మల్లిగిలో మొక్కలు నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు



రామచంద్రాపురం: రక్తదానం చేస్తున్న విద్యార్థి నాయకుడు క్రాంతి

## లైంగిక దాడి కేసులో 20 ఏండ్ల జైలు

కంది, జూలై 24: బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏండ్ల జైలు శిక్ష విధిస్తూ బుధవారం జిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి జయంతి తీర్పునిచ్చారు. కంది మండలం తునికిల తండాకు చెందిన నునావత్ ప్రకాశ్ వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్. 2019లో ఇదే తండాకు చెందిన 16 ఏండ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలు, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ శ్రీకాంత్ కేసు నమోదు చేశారు. కోర్టులో నిందితుడిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిక్ష విధించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌తోపాటు పోలీస్ అధికారులను న్యాయమూర్తి అభినందించారు.

## శివాలయ నిర్మాణానికి విరాళం

బొల్లారం, జూలై 24: జిన్నారం గ్రామానికి చెందిన జీవన జ్యోతిర్లింగ శివాలయ నిర్మాణ కమిటీ సభ్యులు బొల్లారంలో వైస్ చైర్మన్ అనిల్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఆయన గర్భగుడి మండప స్లాబ్ నిర్మాణానికి రూ.4 లక్షల విలువైన కాంక్రీట్ అందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. సభ్యులు ప్రతాప్ రెడ్డి, ఆనంద్ చారి, శ్రీనివాస్ యాదవ్, పల్నాటి భాస్కర్, మహేందర్ గౌడ్, రాజు గౌడ్, శ్రీధర్‌చారి, శ్రీకాంత్ ఉన్నారు.

## యువకుడి ఆత్మహత్య

బేగరి విష్ణు(ఫైల్)

కల్హేర్, జూలై 24: మండలంలోని మహాదేవుపల్లి శివారులో వేపచెట్టుకు ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఏఎస్ఐ అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణఖేడ్ మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన బేగరి విష్ణు(20) 21వ తేదీన ఉదయం నుంచి సాయంత్రం వరకు స్నేహితులతో కలిసి మద్యం తాగాడు. గ్రామానికి చెందిన బాబు ఇంట్లో ఉన్నట్లు తెలియగా అర్ధరాత్రి తల్లి లక్ష్మి వెళ్లి ఇంటికి తీసుకువచ్చింది. 22న ఉదయం కారు కడుక్కొని వస్తానని వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. కల్హేర్ మండలం మహాదేవుపల్లి గ్రామ శివారులో వేపచెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాలలో పత్తాలాట

ర్యాకల్ పాఠశాల సైన్స్ ల్యాబ్ కోసం నిర్మించిన గదిలో పేకముక్కలు

నారాయణఖేడ్, జూలై 24: ర్యాకల్ జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో రూర్బన్ కార్యక్రమంలో భాగంగా రూ.20 లక్షలతో సైన్స్ ల్యాబ్ కోసం నిర్మించిన గది పత్తాలాటకు నిలయంగా మారింది. ఆ గదికి ప్రహరీ లేకపోవడంతో ఆకతాయిలు గదిలో చేరి పత్తాలాటతోపాటు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. నిర్మాణం పూర్తయినా గదిని వినియోగించకపోవడం, వాచ్‌మెన్ లేకపోవడంతో ఈ దుస్థితి వచ్చిందని వాపోతున్నారు. గదిలో ఏర్పాటు చేసిన ఫ్యాన్, లైట్లు ఎత్తుకెళ్లారని, అధికారులు గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆదర్శ్‌రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్

## తెలంగాణకు బీఆర్ఎస్సే శ్రీరామరక్ష

రామచంద్రాపురం, జూలై 24: జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు ఓటు వేసి 8 చొప్పున 16 ఎంపీ సీట్లిస్తే కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం ఇవ్వడం సిగ్గుచేటని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆర్సీపురం డివిజన్‌లోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలు జాతీయ పార్టీలను నమ్మి మరోసారి మోసపోయారన్నారు. బీఆర్ఎస్‌కు 10 నుంచి 12 ఎంపీ సీట్లు ఇచ్చి ఉంటే ఈ రోజు రాష్ట్ర పరిస్థితి మరోలా ఉండేదన్నారు. వట్టినాగులపల్లి-జోగిపేట-మెదక్ నూతన రైల్వేలైన్ కోసం జిల్లా ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారని, బడ్జెట్‌లో దీనిపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం అసంతృప్తిని మిగిల్చిందన్నారు. మెట్రోని మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు విస్తరిస్తామని ఎంపీ రఘునందన్‌రావు ఎన్నికల్లో హామీ ఇచ్చారని, మెట్రో విస్తరణపై కేంద్రం ఊసేత్తలేదన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, నాయకులు బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, అంజయ్య, కుమార్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, జగన్నాథ్‌రెడ్డి, నర్సింహ, దేవేంద్రాచారి, సత్యనారాయణ, క్రాంతి, కుత్బుద్దీన్, గౌస్, దిలీప్‌సింగ్ పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

**కలెక్టర్ వల్లూరు క్రాంతి**

కల్హేర్: మాట్లాడుతున్న కలెక్టర్ క్రాంతి

కల్హేర్, జూలై 24: ఇందిర మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలు రుణాలు పొంది చిన్న తరహా, మధ్య తరహా యూనిట్లను ఏర్పాటు చేసుకొని సమర్థవంతంగా నిర్వహించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకాంక్షించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయలో నిర్వహించిన మండల సమాఖ్య సమావేశానికి కలెక్టర్ హాజరయ్యారు. మహిళా సంఘాల సంఖ్య, ఎంత మేర రుణాలు ఇచ్చారని, తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించే వారు, చెల్లించని వారు తదితర అంశాలపై సమీక్ష చేశారు. మండలంలో 6623 మంది సభ్యులు ఉన్నారని కొత్తగా 153 మంది మహిళలను సభ్యులుగా చేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా డీఆర్‌డీఏ పీడీ జయశ్రీ, డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ జంగారెడ్డి, ఆర్డీవో అశోక చక్రవర్తి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శ్రీనివాస్, ఐబీ ఏపీం శ్రీదేవి, ఐబీ బీపీఎం రవీందర్, కల్హేర్ ఏపీఎం సాయిలు, సీసీలు, సీఏలు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

***విధుల్లో నిర్లక్ష్యం తగదు***

కల్హేర్, జూలై 24: వైద్య సేవల్లో సిబ్బందికి నిర్లక్ష్యం తగదని కలెక్టర్ వల్లూరు క్రాంతి సిబ్బందిని హెచ్చరించారు. స్థానిక సర్కారు దవాఖానను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు వైద్య సిబ్బంది సమయానికి రావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సాధారణ కాన్పులు ఇక్కడ చేయకుండా బయటకు రెఫర్ చేస్తున్నారన్నారు. దవాఖాన పెద్దగా ఉన్నా సిబ్బంది, రోడ్డు, నీటి సమస్యలు ఉన్నాయని వైద్యుడు అనిల్ రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

## రోడ్లు ఇలా.. వెళ్లేదెలా?

కోహీర్ ప్రధాన రహదారిపై నిరసన తెలుపుతున్న వాహనదారులు

కోహీర్, జూలై 24: కోహీర్ పట్టణంలోని ప్రధాన రహదారిని వెంటనే నిర్మించాలని పలు గ్రామాల వాహనదారులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని డీసీసీబీ బ్యాంకు ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి ధ్వంసం కావడంతో గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వం కేటాయించిన నిధులతో అక్కడ సీసీ రోడ్డును నిర్మించాల్సి ఉంది. సంబంధిత రోడ్లు, భవనాల శాఖ అధికారుల నిర్లక్ష్యంతో సంవత్సరం కావస్తున్నా సీసీ రోడ్డు నిర్మాణానికి నోచుకోవడం లేదు. ప్రధాన రహదారి ధ్వంసం కావడం, గుంతల్లో నీరు నిలవడంతో చెరువును తలపిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీ రోడ్డు నిర్మించడంలో నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు

మాట్లాడుతున్న సీనియర్ జడ్జి రమేశ్

పటాన్‌చెరు, జూలై 24: మహిళలకు ప్రత్యేకంగా రక్షణ చట్టాలున్నాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ జడ్జి రమేశ్ అన్నారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని అబ్దుల్ కలాం డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రాల ఆధ్వర్యంలో మిషన్‌శక్తి 100 రోజుల స్పెషల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు పురుషులతో సమానంగా అవకాశాలు రాజ్యాంగం కల్పించిందన్నారు. జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ సురేశ్ మాట్లాడుతూ సమాజంలో భ్రూణ హత్యలు, బాల్య వివాహాలు అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, పటాన్‌చెరు ఎస్ఐ అంబరయ్య, జిల్లా మహిళా సాధికార కేంద్ర సమన్వయకర్త పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ఎస్పీ రూపేశ్

సంగారెడ్డి, జూలై 24: విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్‌లో రాణిస్తే శారీరక ధృడత్వంతో పాటు ఆత్మరక్షణగా ఉపయోగపడుతుందని, పోటీల్లో వచ్చిన మెడల్స్, సర్టిఫికెట్లు ఉద్యోగం పొందే సమయంలో రిజర్వేషన్ వర్తిస్తుందని ఎస్పీ రూపేశ్ అన్నారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర రెడ్డి స్టేడియంలో ఆదివారం జరిగిన ఫస్ట్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో జిల్లాకు చెందిన 28 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 9, అండర్ 12 విభాగాల్లో విద్యార్థులు వెండి, బంగారు పతకాలు సాధించారు. వీరిని ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ అంతర్నేషనల్ కోచ్, వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ పోచయ్య, మాస్టర్లు మహేశ్‌గౌడ్, రాజు, హరిప్రసాద్ పాల్గొన్నారు.

## పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

కొత్తూర్ పాఠశాలలో సభ్యత్వం అందజేస్తున్న నాయకులు

కోహీర్, జూలై 24: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ పీఆర్టీయూ నిరంతరం పోరాడుతుందని రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు వరాలు, శ్రీనివాస్ అన్నారు. బుధవారం జహీరాబాద్ మండలంలోని చిన్న హైదరాబాద్, హోతి, గోవింద్‌పూర్, మధులై తండా, కొత్తూర్, బూర్దిపాడ్, తంకుంట, బూచినెల్లి, సత్వార్, చిరాగ్‌పల్లి జడ్పీ, ప్రాథమిక పాఠశాలల్లో బుధవారం పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జహీరాబాద్ అధ్యక్షుడు తులసీరామ్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ప్రదీప్‌కుమార్, చంద్రు రాథోడ్, రత్నయ్య, అమర్నాథ్‌రెడ్డి, మోహన్, వెంకటేశం పాల్గొన్నారు.

## నేడు జాబ్ మేళా

గుమ్మడిదల, జూలై 24: నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా గురువారం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామని ఐకేపీ ఏపీఎం శివకుమార్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈజీఎంఎం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీయువకులకు వరుణ్ మోటర్స్(హైదారాబాద్), పెట్స్ పెన్నార్(సదాశివంపేట) ప్రైవేటు ఫ్యాక్టరీలో ఉద్యోగాల కోసం 25వ తేదీన ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దీనికి ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, బీటెక్ ఎంబీఏ, డిప్లొమా, ఐటీఐ ఫిట్టర్, వెల్డర్ అర్హతలుండి 18 నుంచి 24 మధ్య వయసు గలవారు అర్హులని తెలిపారు. విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్‌ఫొటోతో ఉదయం 10.30 గంటలకు పాత డీఆర్డీవో కార్యాలయం వద్ద హాజరుకావాలని సూచించారు.

## తెలంగాణపై చిన్న చూపా?

అందోల్: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

అందోల్, జూలై 24: బడ్జెట్‌లో కేంద్రం తెలంగాణను చిన్నచూపు చూసిందని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆరోపించారు. బుధవారం జోగిపేటలో మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలు రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. ఏపీలో వెనుకబడిన జిల్లాల గురించి ప్రస్తావించిన కేంద్రానికి తెలంగాణలో వెనుకబడిన జిల్లాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. నాయకులు జైపాల్ రెడ్డి, నాగభూషణం, రామగౌడ్, చాపల వెంకటేశం, సార శ్రీధర్, గోపాల్, సంతోష్, విజయ్‌కుమార్, రాజు, మొగులయ్య, విరేశం, విజయ్‌కుమార్, సంతోష్, దుర్గేశ్ ఉన్నారు.

***బీజేపీది కుర్చీ బచావో బడ్జెట్***

సంగారెడ్డి, జూలై 24: కేంద్రంలో ఉన్న సంకీర్ణ ప్రభుత్వానికి మిత్రపక్షాల నుంచి ప్రమాదం పొంచి ఉన్నదని గ్రహించి కుర్చీ కోసం బీజేపీ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టిందని సీడీసీ మాజీ చైర్మన్ కాసాల బుచిచిరెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నరహరిరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ పార్టీలను నమ్మి అధికారమిస్తే రాష్ట్రానికి ఎన్ని నిధులు కేటాయించారని ప్రశ్నించారు. విభజన చట్టంలో పేర్కొన్న ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పార్టీ మండల అధ్యక్షుడు చక్రపాణి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

***తెలంగాణపై కేంద్రానిది వివక్ష..***

కల్హేర్, జూలై 24: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంసింగ్ ఆరోపించారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ నుంచి 8 మంది ఎంపీలు, ఇద్దరు మంత్రులు ఉన్నా ఫలితం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు అలీ, కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి పాల్గొన్నారు.

***కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం***

రాయికోడ్, జూలై 24: కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విఠల్ ఆరోపించారు. బుధవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం నుంచి 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ నుంచి ఎంపీలు ఉన్నా కేంద్రం తెలంగాణపై వివక్ష చూపిందన్నారు. సమావేశంలో వరం వైస్ చైర్మన్ తుకారం కురుమ, మాజీ సర్పంచ్‌లు హనుమంతు, నాగార్జున, నాయకులు అంజి, శివకుమార్, సంగమేశ్వర్, కిష్టారెడ్డి ఉన్నారు.

***బడ్జెట్‌లో మొండిచేయి***

పుల్కల్, జూలై 24: కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి చూపించారని, దీనికి రాష్ట్రం నుంచి ఎన్నికైన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు క్షమాపణ చెప్పి వెంటనే రాజీనామా చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీని పట్టాదారు పాస్ పుస్తకం ఆధారంగా ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలన్నారు. సమావేశంలో పీఏసీఎస్ డైరెక్టర్ మహేశ్ బాబు, బీఆర్ఎస్ పుల్కల్, బస్వాపూర్ గ్రామ శాఖల అధ్యక్షుడు లోకేష్, రాజు పాల్గొన్నారు.

సంగారెడ్డి: సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## అతిమ్యాల్ రైతుల ఆందోళన

అతిమ్యాల్‌లో అందోళన చేస్తున్న రైతులు

మనూరు, జూలై 24: తమకు తెలియకుండా ఫ్యాక్టరీ యాజమాన్యం రుణాలు తీసుకోవడంపై అతిమ్యాల్ గ్రామ రైతులు బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా చెరుకు రైతులు మాట్లాడుతూ తమకు తెలికుండా కామారెడ్డి జిల్లా మాగి ఫ్యాక్టరీ యాజమాన్యం తమపై రుణాలు తీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసినట్లు మెసేజ్‌లు వస్తున్నాయని, బ్యాంకుకు వెళ్తే వేరే ఖాతాలు చూపిస్తున్నాయన్నారు. ఫ్యాక్టరీ యాజమన్యం స్పందించి తమకు వచ్చిన మాఫీని చెల్లించకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## కేతకీ ఆలయ ఈవోగా శివరాజ్

ఝరాసంగం, జూలై 24: బొంతపల్లి వీరభద్రేశ్వర స్వామి ఆలయ ఈవోగా విధులు నిర్వహిస్తూ దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయానికి ఇన్‌చార్జి ఈవోగా విధులు నిర్వహించిన శశిధర్ రెగ్యులర్ ఈవోగా బొంతపల్లి వీరభద్రేశ్వర స్వామి ఆలయానికి వెళ్లడంతో బుధవారం ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ కేతకి ఆలయానికి ఇన్‌చార్జి నూతన ఈవోగా శివరాజ్ బాధ్యతలు చేపట్టారు.

## గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

ఎంపీడీఓ ఎదుట ఆందోళన చేస్తున్న మాచ్నూర్ గ్రామస్తులు

ఝరాసంగం, జూలై 24: విధులను దుర్వినియోగం చేసిన పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రత్యేక అధికారిపై చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ రాజు, తీన్మార్ మల్లన్న టీం సభ్యుడు నర్సింలు, గ్రామస్తులు బుధవారం ఎంపీడీవో సుధాకర్‌ను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని మాచ్నూర్ గ్రామకంఠం భూమిలో అవకతవకలకు తెరలేపుతూ నిబంధనలకు విరుద్ధంగా గ్రామంలో లేని వ్యక్తులకు స్థలాలను కేటాయించి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వేరే వ్యక్తులకు ఇంటి స్థలాలను, ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్లను ఏ పద్ధతిలో కేటాయించారో విచారించాలన్నారు. ఎంపీడీవో డీపీవోకి ఫోన్లో మాట్లాడగా శుక్రవారం డీఎల్పీవోతో కలిసి మాచ్నూర్‌లో గ్రామసభ ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## 26 మందికి ప్రమోషన్లు

సంగారెడ్డి, జూలై 24: ఆర్టీసీలో వివిధ రకాల ఉద్యోగులు 26 మందికి ప్రమోషన్లు కల్పించారు. బుధవారం వారికి రీజియన్ కార్యాలయంలో మెదక్ రీజియన్ మేనేజర్ ప్రభులత పత్రాలను అందజేశారు. ప్రమోషన్లు పొందిన ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించి అభినందించారు. పర్సనల్ అధికారి రాజయ్య, తదితరులు ఉన్నారు.

***ప్రమాదరహిత వారోత్సవాలు***

నారాయణఖేడ్, జూలై 24: నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోలో బుధవారం ప్రమాదరహిత వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మల్లేశయ్య మాట్లాడుతూ వారం రోజులు వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పరిమిత వేగంతో వాహనాలు నడపితే ప్రమాదాలు జరగవనన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్‌శెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ హాజరయ్యారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నర్సింహులు, మెకానికల్ ఇంజినీర్ దశరథరావు పాల్గొన్నారు.

## కబ్జా నుంచి కాపాడండి

జిన్నారం, జూలై 24: ఊట్ల గ్రామం నుంచి మంగంపేట వెళ్లే నక్క బాటను ఆక్రమణ నుంచి కాపాడాలని గ్రామ మత్స్యకారం సంఘం సభ్యులు తహసీల్దార్‌ను కోరారు. ఈ మేరకు తహసీల్దార్ భిక్షపతి, ఆర్ఐ జయప్రకాశ్ నారాయణకు బుధవారం వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్.మహేశ్, సత్యనారాయణ, రాజు, మల్లేశ్, సాయికుమార్, భిక్షపతి, నాగరాజు ఉన్నారు.

## ఆక్రమణల అడ్డగింత

న్యాల్‌కల్, జూలై 24: మండలంలోని రాజోలా గ్రామంలోని ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించే ప్రయత్నాలను మండల రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. బుధవారం స్థానిక గ్రామానికి చెందిన కొందరు సర్వే నంబర్ 101 ప్రభుత్వ భూమిని ట్రాక్టర్‌తో దున్నుతూ ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారనే గ్రామస్తుల ఫిర్యాదు మేరకు తహసీల్దార్ రాజిరెడ్డి ఆదేశాల మేరకు ఆర్ఐ శ్యామ్‌రావు గ్రామానికి వెళ్లి పనులను నిలిపివేశారు. ప్రభుత్వ భూమిలో ఎలాంటి పనులు చేయవద్దని, ఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కార్మికులకు సబ్బులు పంపిణీ

కంది, జూలై 24: కంది పంచాయతీ కార్మికులకు బుధవారం నూనె, సబ్బులు, బెల్లం తదితర సామగ్రిని బుధవారం పంపిణీ చేశారు. ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ శ్రీనివాస్ పారిశుద్ధ్య కార్మికులకు నాలుగు నెలలకు సంబంధించిన సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రతే ధ్యేయంగా పనిచేసే కార్మికుల వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విద్యాదర్‌గౌడ్, సిబ్బంది మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు నిత్యం ఉండాలి

కొండాపూర్, జూలై 24: పీహెచ్‌సీల్లో వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలని, రోగులకు ఇబ్బందులు లేకుండా వైద్య సేవలను కొనసాగించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సునంద అన్నారు. బుధవారం కంది పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్న రామణి కొండాపూర్ వైద్యశాఖ అధికారిగా డిప్యూటేషన్‌పై బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. దవాఖానలో అవసరమైన మందులు, వసతులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తేజస్వీ, అఖిల, సీహెచ్‌వో లక్ష్మి పాల్గొన్నారు.

## పద్మశాలీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

సదాశివపేట, జూలై 24: పట్టణంలోని 16వ వార్డులో పద్మశాలి భవన నిర్మాణ పనులకు మున్సిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్ బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఉమనుశాలువాతో సన్మానించారు.మున్సిపల్ కమిషనర్ ఉ